




# మనం మెదక్

సంగారెడ్డి సిద్దిపేట

గురువారం | 24 | ఆగస్టు | 2023 | పేజీలు : 9


- దేశానికే మనం తలమానికం
- ఆపదమొక్కులకు మోసపోవద్దు
- రైతు సంక్షేమమే ప్రధాన ఎజెండా
- మీటర్లు... మూడు గంటలు అన్నోళ్లు అవసరమా...?
- రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు



# మోసపోతే గోసపడుతాం

సిద్దిపేట/పాపన్నపేట, ఆగస్టు 23, మనం న్యూస్ ప్రతినిధిః ఎంతో కష్టపడి ఒక్కో మెట్టు నిర్మించుకుంటూ నేడు తెలంగాణను యావత్ దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నామని, మరోసారి మనమే ఉండాలని, మోసపోతే గోసపడుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రం ఎన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందో ప్రత్యక్షంగా చూస్తున్నామని, మరో ఆరేడు సంవత్సరాల్లో అద్భుత ఫలితాలు అందరికీ దక్కుతాయని అన్నారు. ప్రగతి శంఖారావం పేరుతో మెదక్ జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్‌లో



శాసన సభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ సర్కార్ నడపడం సంసారం నడపడం లాంటిదేనని, వచ్చే రాబడిని చూసుకుంటూ ఫలాలు అందిస్తామని, మొదట్లో కొంచెం కొంచెంగా ఇచ్చినా క్రమంగా అభివృద్ధి చెందుతుండడంతో పెంచుకుంటూ వస్తున్నామని, ఆసరా పెన్షన్‌లైతే నేమీ, కళ్యాణ లక్ష్మి మిగతా 2లో..

# కేసీఆర్‌ను గద్దె దింపుదాం



- కేసీఆర్, మోదీ మహానటులు
- రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్‌లను ప్రచారం చేయాలి
- ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్

**హుస్నాబాద్ అభివృద్ధి శూన్యం : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్**

**కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి : మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి**

హుస్నాబాద్,ఆగస్టు 23,(మనం న్యూస్)ః కేసీఆర్‌ను గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. హుస్నాబద్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అనేక మిగతా 2లో..

# సమన్వయంతో మొక్కలు నాటాలి

-జిల్లాలో 4 లక్షల 72 వేల మొక్కలు నాటడమే లక్ష్యం

-జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్

8లో



## ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం

### -భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు



సిద్దిపేట రూరల్, ఆగస్టు 23, మనం న్యూస్‌ః శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని సంతోషిమాత దేవాలయంలో అమ్మవారు ప్రత్యేక అలంకరణతో దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఛైర్మన్ మాంకాల నవీన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శుక్రవా రం రోజున దర్శనానికి వచ్చే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు, మంత్రి హరీష్ రావు, మున్సిపల్ ఛైర్మన్‌ల కృషితో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి విశ్వనాథశర్మ, మాజీ ఛైర్మన్ కాచం కాశీనాథ్, తమ్మిశెట్టి వీరేశం, బచ్చురమేష్, ధర్మకర్తలు, అర్చకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది బీజేపి సర్కారే

### -సంపర్క్ సే సమర్థన్ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన



సిద్దిపేట రూరల్, ఆగస్టు 23, మనం న్యూస్‌ః తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపి అధికారంలోకి రావడం కాయమని బీజేపి రూరల్ మండల అధ్యక్షులు మల్లమ్మ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం పుల్లూరు గ్రామంలో సంపర్క్ సే సమర్థన్ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అస్సాం రాష్ట్ర బీజేపి ఎమ్మెల్యే అమ్య ఆర్‌కె బుయాన్, అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్‌రావులు హాజరవుతారని తెలిపారు. పార్టీ స్థితిగతులు, కార్యకర్తలకు భరోసా ఇచ్చే కార్యక్రమాలు చేయాలని, పార్టీని అట్టడుగు వర్గాల వారికి వద్దకు తీసుకువెళ్లాని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, ఉడుత మల్లేశం, సురేష్ గౌడ్, వెంకటేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మోసపోతే గోసపడుతాం

మొదటి పేజీ తరువాయి..

అయితేనేమీ, రైతుబంధు ఐతేనేమీ ఆర్థిక రాబడి చూసుకుంటూ పెంచుకుంటూ పోతున్నామన్నారు. అలవి కాని హామీలివ్వడం తమకు చేతకాదని, కర్ణాటకలో ఇటీవల ఆచరణ సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఏం చేస్తుందో చూస్తున్నామన్నారు. 24 గంటల కరెంటు అంటు ఊదరగొట్టిన కాంగ్రెస్ కర్ణాటకలో ఏడు గంటల విద్యుత్‌ను ఇస్తుందని, నేడు తెలంగాణలో నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను ఉచితంగా అందిస్తుంటే మళ్లీ కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోతామా.. అని ప్రశ్నించారు. రైతుల ఒకనాడు ఎన్ని భూములున్నా బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కెళ్లి రిక్షాలు నడుపుకుంటూ బతుకుబండిని లాగించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఆ బాధలు పోవాలనే కాళేశ్వరం నీళ్లు, ఉచిత విద్యుత్, రైతుబంధునిస్తూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించామన్నారు. ఇప్పుడిప్పుడే రైతులంతా బాగుపడుతున్నారని, మరికొన్నేళ్లలో రైతులు అద్భుతమైన ఆర్థిక పురోభివృద్ధిని సాధిస్తారన్నారు. సంక్షేమ పథకాల అమలులో నేడు దేశానికి తలమానికంగా ఉన్నామని, పంజాబ్‌ను మించి పంటను పండించడంలో ముందున్నామని, నెలల తరబడి లారీలతో ధాన్యాన్ని గుంజుతున్నా ధాన్యం దంగడం లేదన్నారు. ధరణి పేరుతో భూమికి సంబంధించిన హక్కులన్నింటినీ రైతులకే అందించామని, మధ్యలో పైరవీకారు లేడు, బ్రోకర్‌గాడు లేడని, మళ్లీ ధరణి వద్దంటూ ముందుకు వస్తున్న కాంగ్రెస్‌ను నమ్ముదామా... అని ప్రశ్నించారు. గతంలో భూములు అమ్ముకోవాలంటే లంచాలు, పైరవీలు. కానీ నేడు 15 నిమిషాల్లో రిజిస్ట్రేషన్, ఆపై మ్యుటేషన్ చకచకా జరుగుతున్నాయన్నారు. చెప్పిన పనులే కాదు, చెప్పని పనులు కూడా చేస్తున్నామని, వడ్ల కళ్లాల దగ్గరికి అడుక్కునే వారొచ్చినట్లు ఎన్నికలు రాగానే కొంతమంది వస్తారని, వారి ఆపద మొక్కులకు మోసపోవద్దన్నారు. తెలంగాణ నేడు దేశానికే తలమానికంగా మారిందని, ఏ రాష్ట్రానికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఒకనాడు వడ్లు కొంటే డబ్బుల కోసం తిరిగి తిరిగి కాళ్లరిగేవని, సేట్ల చుట్టూ బీట్‌ల చుట్టూ తిరగడం నేడు బందయిందని, ధాన్యం అమ్మిన గంటల్లోనే అకౌంట్‌లోనే డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఒకనాడు మెదక్ ప్రజలు ఘనపురం నీళ్ల కోసం ధర్నా చేస్తే తప్ప నీళ్లు పొందలేకపోయారని, ఘనపురం కాలువల్లో కొమ్మలు మొలిచాయని, నేడు ఎంతో ముందు చూపుతో ఘనపురం ఎత్తును పెంచి కాలువలను సరి చేసుకోవడం ద్వారా ఆయకట్టు 40 వేల ఎకరాలకు పెరిగిందన్నారు. ఒకనాడు హైదరాబాద్‌కు తరలించుకుపోయిన సింగూర్ నీళ్లను నేడు మెదక్‌కే అందజేస్తున్నామన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలంటూ భారతీయ జనతా పార్టీ, మూడు గంటల కరెంటు అంటూ కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తున్నాయని, అసలు వాళ్లది వ్యవసాయం చేసిన మొఖమేనా.. ప్రాణం పోయినా మోటార్లకు మీటర్లు పెట్టనివ్వనన్నారు. ఎన్నికలప్పుడే ప్రజలు ధీరత్వాన్ని ప్రదర్శించాలని, మంచి చేస్తుందెవరో, మోసం చేసిందెవరో ఆలోచించాలన్నారు. మరోసారి పద్మాదేవేందర్‌రెడ్డిని గతంలో కంటే భారీ మెజార్టీతో గెలిపించాలని, సిద్దిపేట తరహాలో మెదక్‌ను అభివృద్ధి చేసే బాధ్యత మంత్రి హరీష్‌కు అప్పగిస్తున్నానన్నారు.

### -వరాల జల్లు

ప్రగతి శంఖారావం పేరుతో మెదక్‌లో నిర్వహించిన బహి రంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్‌పై వరాల జల్లు కురిపించారు. పద్మ నా బిడ్డలాంటిదని, నాటి నుండి నేటి వరకు నాతోనే నడిచిందని, మంచి నాయకురాలు కాబట్టే మంచి పనులు జరుగుతున్నాయన్నారు. కండ్ల ముందే కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ భవనాలు ప్రారంభించుకున్నామన్నారు. రామాయం పేట డివిజన్ ఏర్పాటును నెరవెరుస్తూ రెండు రోజుల్లో జిఓ పంపిస్తానన్నారు. పద్మా దేవేందర్‌రెడ్డి కోరిక మేరకు రామాయంపేటలో, మదన్‌రెడ్డి కోరిక మేరకు కౌడిపల్లిలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నానన్నారు. మెదక్ చుట్టూ రింగురోడ్డు, ఏడుపాయల అమ్మవారి పరిసరాల అభివృద్ధికి టూరిజం నుండి వంద కోట్లు మంజూరు చేస్తున్నానన్నారు. మెదక్ నియోజకవర్గంలోని 469 గ్రామపంచాయతీలకు ఒక్కో పంచాయతీకి రూ.15 లక్షల చొప్పున, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలకు రూ.25 కోట్లు, మెదక్ మున్సిపాలిటీ అభివృదిధకి రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, హోం మంత్రి మహమూద్ అలీ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎంపిలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, బిబి పాటిల్, ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, క్రాంతి కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు భూపాల్‌రెడ్డి, రఘోత్తంరెడ్డి, దేశపతి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు, మున్సిపల్ ఛైర్మన్‌లు, కార్పోరేషన్ ఛైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయండి

### టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు శంకర్

జగదేవ్‌పూర్, ఆగస్టు 23, మనం న్యూస్‌ః ప్రజాయుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య పేర్కొన్నారు. బుధవారం తీగుల్ పాఠశాలలో గద్దర్ యాదిలో సంస్మరణ సభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన పాట మాటలతో ప్రజలను చైతన్యవంతం చేసిన కవి గద్దర్ అన్నారు. ఆయన మరణం తీరని లోటని టిపిటిఎఫ్ ఆద్వర్యంలో గజ్వేల్‌లో గురువారం నిర్వహించే సంస్మరణ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను గద్దె దింపుదాం

మొదటి పేజీ తరువాయి..

హామీలు ఇచ్చి, ప్రజలను మభ్య పెట్టిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించటానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చకపోగా బూటకపు మాటలతో కేసీఆర్ ప్రజల్ని మోసం చేసాడన్నారు. నీళు, నిధులు, నియామకాలు అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కేవలం కుటుంబ పాలనను సాగిస్తున్నాడని కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆయన సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ, రాష్ట్రంలో ఉన్న కేసీఆర్ మహనటులు అని ఆయన విమర్శించారు. ప్రజలకు సేవలు చేయడం మానేసి, ప్రజలకు ఉపాధిని కల్పించకపోగా మీడియా ముందుకు వచ్చి ప్రజలకు వినోదాన్ని పంచాలని చూస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించి ఓట్లు దండుకోవాలని కేసీఆర్ చూస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక ఎమ్మెల్యే పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్ చేతిలో ఓటమి ఖాయమని ఆయన స్పష్టం చేసారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి చేయని అసమర్థుడు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరచాలని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ సభలో ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్, ప్రియాంక గాంధీ సభలో ప్రకటించిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లను ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు దొమ్మాట సాంబయ్య, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ల శారద, సిద్దిపేట జిల్లా మహిళ అధ్యక్షురాలు లక్ష్మీ, పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, కరీంనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్‌నేత, ఆయా మండలాల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, జంగపల్లి ఐలయ్య, బంక చందు, కౌన్సిలర్‌లు భూక్య సరోజన, వల్లపు రాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ముత్యాల సంజీవరెడ్డి, ఎంపీటీసీలు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

### హుస్నాబాద్ అభివృద్ధి శూన్యం...

### మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గం పక్కకు ఉన్న సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంటే హుస్నాబాద్‌ను ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ఎమ్మెల్యేను ఆయన ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న సతీశ్‌కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలుగా ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సిద్దిపేట జిల్లాలో కలపవద్దని చెప్పినా ప్రజలంతా వ్యతిరేకించినా సిద్దిపేట జిల్లాలో కలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలుపుతామన్నారు. పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ మాటలకే పరిమితం అవుతున్నాడన్నారు. ఒక్క పైసా కూడా అభివృద్ధి చేయడంలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఐకమత్యంగా పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు.



### కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు నెలల్లో 75 గ్రామాల్లో పర్యటించినట్లు ఆయన తెలిపారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కేసీఆర్, బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక నెరవేర్చబోయే హామీలను ప్రజలకు వివరిస్తున్నామని ఆయన తెలిపారు. నాతో పాటు పాదయాత్ర చేస్తున్న కార్యకర్తలందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. సోషల్ మీడియాలో ప్రతి కార్యకర్త యాక్టివ్‌గా ఉండాలని, సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన సేవలను తెలపాలన్నారు. రాబోయే ఎన్నికలకు కార్యకర్తలు ఇప్పటి నుండే సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ పాలనలో యువతకు నిరాశ

**-ఉద్యోగ ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం**

**-మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బురాని శ్రీకాంత్**

**-నియామక పత్రం అందించిన కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**



దుబ్బాక టౌన్, ఆగస్టు 23, మనం న్యూస్ః తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని యువతకు నిరాశే మిగిలిందని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజున ఆయన క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా బురాని శ్రీకాంత్‌కు మున్సిపల్ అధ్యక్షులు యేసురెడ్డితో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధిస్తే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయనుకుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం యువకులకు నిరాశే మిగిల్చిందన్నారు. దుబ్బాకలో, రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురడం తథ్యమని, ఆ దిశగా కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మునిసపల్ యూత్ అధ్యక్షునిగా నియమించిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషి చే స్తానన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధిస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, బిఆర్ఎస్‌ను ఓడించేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మున్సిపల్ ఉపాధ్యక్షులు డి.పి. రాములు, మున్సిపల్ జనరల్ సెక్రటరీ మంద శ్రీనివాస్, నాయకులు బాస మధు, మట్ట కిషన్‌రెడ్డి, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, కర్నంపల్లి రమేష్ గౌడ్, శివరాజం గౌడ్, నర్సింలు, అనంతుల స్వామి, ఇస్తారిగల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# విజేత కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**అనుమతి లేకుండా విద్యార్థుల నుండి సర్టిఫికేట్ల సేకరణ**

**ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు**

చేర్యాల, ఆగస్టు 23, మనం న్యూస్ః చేర్యాల మండల కేంద్రంలోని విజేత జూనియర్ కళాశాల యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా విద్యార్థుల సర్టిఫికేట్లు సేకరించి ఇతర కళాశాలలకు సర్టిఫికేట్‌లు అముతున్నారని, ఆ కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు అన్నారు. ఈ విషయమై వేణు మాట్లాడుతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మాయమాటలతో నమ్మించి మొదటి సంవత్సరం పూర్తి కాగానే సర్టిఫికేట్లను వేరే కళాశాలలకు అమ్ముకుంటూ విద్యార్థులు టిసిలు అడిగితే అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటూ విచ్చలవిడిగా విద్యావ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఇదేంటని ప్రశ్నించిన తమతో దురుసుగా ప్రవర్తిస్తూ బూతులు మాట్లాడుతున్నారన్నారు. ఇలాంటి యజమాన్యంపై అధికారులు వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవానలి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అధికారుల కార్యాలయాలు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆత్మకూరు హరికృష్ణ, మద్దూరు మండల అధ్యక్షులు వెల్లి సాయికిరణ్‌రెడ్డి, నాయకులు ఎర్ర సంతోష్, స్వామి, వేణు, అజయ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఎన్ఎంల పట్ల ప్రభుత్వ వైఖరి విడనాడాలి

**8వ రోజుకు చేరిన ఏఎన్ఎంల సమ్మె... మోకాళ్లపై కూర్చొని నిరసన**

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 23, మనం న్యూస్ః సెకండ్ ఏఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విడనాడాలని ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. తమ న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మె బుధవారం 8వ రోజుకు చేరుకుంది. ఈస ందర్భంగా వారికి ఏఐటియుసి నాయకులతో కలిసి ఏఎన్ఎంలు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర నేత అందె అశోక్ హాజరై మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలకు అనేక సేవలందించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మూడవ స్థానంలోకి ఏఎన్ఎంలు తీసుకువచ్చారన్నారు. ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని, వారి భర్తీకి ఇచ్చిన నోటిఫికేషణ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏఎన్ఎంలు కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బెక్కంటి సంపత్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మిట్టపల్లి సుధాకర్, సెకండ్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహితంగా పొన్నాల ప్రభుత్వ పాఠశాల

**విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ**



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 23, మనం న్యూస్ః ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తూ పాఠశాలను ప్లాస్టిక్ రహిత పాఠశాలగా మార్చడానికి సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు నడుం బిగించారు. బుధవారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, పేపర్ ప్లేట్‌లు, పాలిథీన్ కవర్ల వంటివి పాఠశాలకు తీసుకురాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసల పంపిణీ కార్యక్రమానికి ముందుకు వచ్చిన స్థానిక వార్డు మెంబర్లు పెండ్యాల శ్రీనివాస్‌రెడ్డి, రాముల నర్సింలు, దుద్దెడ కనకయ్యలను ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, ఉ పాధ్యాయులు బాపిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్‌కు ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలి

**ఎంఈఓ యాదవరెడ్డి**



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 23, మనం న్యూస్ః తొగుట మండలం లో సెప్టెంబర్ 4న స్థానిక జెడ్పి హెచ్ఎస్ మైదానంలో నిర్వహించ నున్న ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్‌కు ఆ సక్తి గల విద్యార్థులు ఈనెల 31 లోగా తమ పేర్లను నమోదు చేసు కోవాలని ఎంఈఓ యాదవరెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్ అండర్ 14, అండర్ 17 బాలురు, బాలికల విభాగాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించబడునని, ఆసక్తి గలవారు టీమ్ వారీగా తమ పేర్లు ఈనెల 31 లోగా తొగుట ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ సి.హెచ్. మురళీధర్, పిఈటిలకు అందించాలని సూచించారు.

# సీఎం సభకు తరలిన గులాబీ శ్రేణులు



పాపన్నపేట, ఆగస్టు 23, మనం న్యూస్ః మెదక్ కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా చర్చి కాంపౌండ్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రగతి నివేదన సభకు పాపన్నపేట మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు గంగుల విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జై బిఆర్ఎస్ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ అధిక సంఖ్యలో కార్యకర్తలు మెదక్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మరోసారి హ్యాట్రిక్ విజయాన్ని బిఆర్ఎస్ సాధిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.

# మంత్రి హరీష్‌రావుపై మైనంపల్లి వ్యాఖ్యలు సరికాదు

**-వెంటనే బిఆర్ఎస్ నుండి మైనంపల్లిని సస్పెండ్ చేయాలి**

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి యెల్లారెడ్డి**

దుబ్బాక టౌన్, ఆగస్టు 23, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్న మంత్రి హరీష్‌రావుపై మైనంపల్లి హనుమంతరావు తప్పుడు మాటలు మాట్లాడడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి యెల్లారెడ్డి అన్నారు. హరీష్‌రావుపై తప్పుడు మాటలు మాట్లాడిన మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను బుధవారం రోజున దుబ్బాక బస్టాండ్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు కృతజ్ఞత లేకుండా నోటికి వచ్చినట్లుగా మంత్రి హరీష్‌రావుపై మాట్లాడడం సరికాదన్నారు. హైదరాబాద్ పట్టణం నుండి బహిష్కరిస్తే కేసీఆర్ చెంతన చేరి తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకున్నారని, అలాంటి వ్యక్తి అహంకారంతో తన కొడుక్కు సీటు ఇవ్వాలంటూ, ఇవ్వకపోతే మంత్రి హరీష్‌రావుకు తగిన బుద్ధి చెప్తానని ప్రగల్బాలు పలకడం తన అహంకారానికి నిదర్శనమన్నారు. మంత్రిపై తప్పుడు మాటలు మాట్లాడిన మైనంపల్లిని , వారి కుమారుడిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నామన్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఇల్లెందుల శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు బానాల శ్రీనివాస్, కోఆప్షన్ మెంబర ఆస స్వామి, కనకయ్య, గన్నె భూంరెడ్డి, పల్లె రామస్వామి, కొత్త కిషన్‌రెడ్డి, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారి

### ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

కొండపాక, ఆగస్టు 23, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండలం లకుడారం స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కుకునూరుపల్లి ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ ప్రధాన రహదారిపై లకుడారం వద్ద ఆగి ఉన్న లారీని, మరో లారీ వెనుక నుండి వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఢీ కొట్టిన లారీలో ఉన్న ముని ప్రసాద్, బీమ్ పాష్వా అను ఇద్దరు లారీల మధ్యన ఇరుక్కొని అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను లారీలో నుండి అతికష్టంపై తీసి గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని రోడ్డుపై ప్రమాదకరంగా ఆపిన లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్‌రెడ్డి



దౌల్తాబాద్, ఆగస్టు 23, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు గొల్లపలి నగేష్ తండ్రి గొల్లపల్లి లింగయ్య గత నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని బుధవారం రోజున పరామర్శించి ఓదార్చారు. లింగయ్య హఠాన్మరణం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానన్నారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాములు , గొడుగుపల్లి మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు పారిశుద్ధ్య కార్మికురాలి కొడుకు

### అభినందించిన ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుల్తానా ఉమర్

దౌల్తాబాద్, ఆగస్టు 23, మనం న్యూస్ః తన పేదరికం సైతం లెక్కచేయకుండా దేశానికి సేవ చేయాలనే ధృఢ సంకల్పంతో నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలి కుమారుడు దేశ సేవ చేయడానికి ఆర్మీకి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన గవ్వలపల్లి రమేష్ ఆర్మీకి ఎంపిక కాగా అతని, వారి తల్లిని ఎస్ఆర్ ఫౌండేషన్ తరుపున సన్మానించి బహుమతి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలు, పేద, ధనిక తేడా లేకుండా చదువుకుంటే సమాజంలో ఉన్నత విలువలతో గొప్ప స్థాయికి ఎదగవచ్చని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా గవ్వల రమేష్ తాను దళిత సామాజిక వర్గ పేద కుటుంబంలో జన్మించినప్పటికీ తన పేదరికాన్ని జయించి ఆర్మీ ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. రమేష్ తల్లి కోనాయిపల్లిలో గ్రామ పారిశుద్ధ్య కార్మికురాలిగా గ్రామానికి సేవ చేస్తే కొడుకు దేశానికి సేవ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కోనాయిపల్లికి చెందిన యువకుడు దేశ సేవకు వెళ్లడం ఎంతో గర్వకారణంగా ఉందని, అలాంటి వ్యక్తికి జన్మనించిన తల్లి ఎల్లవ్వకు రుణపడి ఉంటామన్నారు. రమేష్‌ను ఆదర్శంగా తీసుకొని యువత



దేశ సేవకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, గ్రామ యువకులు శ్రీనివాస్, స్వామి, కనకరాజు, మహేష్, అశోక్, ప్రవీణ్, రవి, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్

### ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి చేయాలి

పాపన్నపేట, ఆగస్టు 23, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ మెదక్ కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి విచ్చే స్తున్న నేపథ్యంలో హిందూ సంఘాలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి లక్ష్మీన గర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌కు తరలించారు. సీఎం కేసీఆర్ వస్తే హిందూ సంఘాలను ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటని బజరంగ్‌దళ్ పాపన్నపేట మండల అధ్యక్షులు బోల క్రిష్ణ, విహెచ్‌పి బజరంగ్‌దళ్ మం డల అధ్యక్షులు బద్దాపురం సంగమేశ్వర్‌లు అన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి రెండు గంటలకు ఇంటికి వచ్చి అరెస్ట్ చేయడం సబబు కాదన్నారు. సీఎం కేసీఆర్ వస్తున్నారని కాంగ్రెస్, బీజేపిలు అడుడకుంటామని హెచ్చరించా యని, తాము కాదనిరాజకీయ పార్టీలకు సంబంధం లేని హిందూ సంఘ నాయకులను అరెస్ట్ చేయడం ప్రభుత్వానికి చేతకాని తనానికి నిదర్శనమన్నారు. మెదక్ ఎమ్మెల్యే హిందూ సంఘాలను ముందస్తు అరెస్ట్ చేయించడంలో చూపిస్తున్న చిత్తశుద్ధి ఏడుపాయల అభివృద్ధిపై చూపించాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో బజరంగ్‌దళ్ నాయకులు భువనేశ్వర్ కూడా ఉన్నారు.



# వికలాంగులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలి

### -ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి
### -ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు ఎం.డి. సాజిద్

తొగుట, ఆగస్టు 23, మనం న్యూస్ః వికలాంగులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లతోపాటు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎన్‌పిఆర్‌ర్ జిల్లా అధ్యక్షులు ఎండి. సాజిద్ డిమాండ్ చేశారు. బుధవారం తొగుట మంలడ కేంద్రంలో వికలాంగుల సమావేశం నిర్వహించగా ఈ సదస్సుకు ఎన్‌పిఆర్‌డి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు ఎండి. సాజిద్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారని, వీఇరలో 5.14 లక్షల మందికి మాత్రమే పింఛన్లు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో వికలాంగులకు ఐదు శాతం ఇవ్వాలని జిఓ ఉన్నప్పటికీ ఎక్కడా కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రతి వికలాంగుడికి ఉచిత విద్యుత్తు, ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిఓ 33ని పటిష్టంగా అమలు చేసి స్థలం ఉన్న వికలాంగులందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంప్‌లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయా



లన్నారు. అదేవిధంగా 40 శాతం వైకల్యం కలిగిన వికలాంగులందరికీ పింఛన్‌లు , బస్‌పాస్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవ అధ్యక్షులు జి. భాస్కర్, మండల నాయకులు నరేష్, రజిత, మల్లయ్య, కావ్య, యాదయ్య, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట సుజాత రామలింగారెడ్డి

దౌల్తాబాద్, ఆగస్టు 23, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట కు చెందిన బిఆర్‌ఎస్ నాయకులు ప్రశాంత్ సోదరుడు ప్రకాష్ వివాహానికి సోలిపేట సుజాత రామలింగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట వైస్ ఎంపిపి అల్లి శేఖర్‌రెడ్డి, ఎంపిటిసి వీరమ్మ మల్లేశం, యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్, కోనాపూర్ గ్రామ అధ్యక్షులు స్వామి, చంద్రమౌళి గౌడ్, నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ పెంచడం హర్షనీయం

### మోతె సర్పంచ్ కాలేరు శ్రీనివాస్



మిరుదొడ్డి, ఆగస్టు 23, మనం న్యూస్ః దివ్యాంగులకు పెన్షన్ పెంచడం హర్షించదగ్గ విషయమని మోతె సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 3016 నుండి రూ. 4016 వేలకు పెంచడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రం, రాజేశ్వర్, రవి, రంజిత్, చంద్రం, నరేష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మురళి తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ తెలంగాణ గాడ్సేనా...?

- తండ్రిని బెదిరించి ఎమ్మెల్సీ అయ్యావ్
- కేంద్రానికి ఎన్ని కోట్లు ఇచ్చారు
- పిచ్చికూతలు కూస్తే ఖబడ్దార్
- టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ళ శారద

హుస్నాబాద్,ఆగస్టు 23,(మనం న్యూస్)ః పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి గాంధీభవన్ గాడ్సె అంటూ ట్వీట్ చేసిన ఎమ్మెల్సీ కవిత మీ తండ్రి కేసీఆర్ తెలంగాణ గాడ్సెనా అంటూ టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ళ శారద విమర్శించారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి ఆమె హజరై లిక్కర్ రాణి అంటూ ఎమ్మెల్సీ కవిత పై సంచలన వ్యాఖ్యలు చేసారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ గాడ్సెనా అంటూ ఎమ్మెల్సీ కవితను ఆమె ప్రశ్నించారు. లిక్కర్ రాణి..కవిత కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకోని మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందనేది ప్రజలకు తెలుసు. నువ్వు నేర్పించాల్సిన అవసరం లేదు అన్నారు. ప్రజలకు ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, ఫెస్‌బుక్‌లో పోస్టు చేయడం అలవాటు ఉండి ఉంటే కవిత ట్వీట్‌కు ప్రజలు ఇచ్చే సమాధానంకు తట్టుకునే శక్తి ఆమెకు ఉండేదా అన్నారు. ముఖ్యమంత్రి కూతురువి కాబట్టి నీకు పదవి వచ్చిందన్నారు. తండ్రిని బ్లాక్‌మెయిల్ చేసి ఎమ్మెల్సీ అయ్యావంటూ ఆమె విమర్శించారు. మహిళల పట్ల అవగాహన ఉండి ఉంటే ఉద్యమంలో పని చేసిన మహిళలకు ఎమ్మెల్సీ పదవి ఇప్పించి ఉండాల్సింది ఎందుకు ఇప్పివ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. నీకు దమ్ముంటే నీ స్థానంలో మరో మహిళను ఎంపీగా పోటీ చేపించు అంటూ ఆమె సవాలు విసిరారు. తండ్రిని బెదిరించి ఎమ్మెల్సీ అయిన నీకు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే హక్కు లేదన్నారు. మహిళల పై అఘాయిత్యాలు జరిగినపుడు ఏ కుటుంబాన్నైనా ఆమె పరామర్శించిందా చెప్పాలన్నారు. పిసిసి ప్రెసిడెంట్, మేము అక్కడికి వెళ్లి బాధిత కుటుంబానికి భరోసా కల్పించమన్నారు. ఐదు సంవత్సరాలు పార్లమెంట్ సభ్యురాలిగా




ఉన్నపుడు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించమని ఎందుకు అడగలేదన్నారు. మహిళలకు సంబంధించి సెఫ్టీ గురించి మాట్లాడవా అన్నారు. ఓ మహిళా భూభాకాసురురాలు అవుతుందని ఎప్పుడు నేను ఊహించలేదన్నారు. ఆస్తులు సంపాదించుకున్న కడుపు నిండడంలేదన్నారు. పంచాయతీ రాజు చట్టం కల్పించి మహిళలకు రాజీవ్‌గాంధీ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 50 శాతం చేసిన ఘనత సోనియగాంధీది అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు కదా అందులో మహిళలకు ఎంత మందికి చోటు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు రాజ్యసభలో మహిళా బిల్లు పాస్ చేసామని ఆమె గుర్తు చేసారు. కానీ ఆ తర్వాత వచ్చిన బీజేపీ పై బీఆర్ఎస్ ఒత్తిడి చేయలేకపోయిందని ఆమె విమర్శించారు. బీజేపీ తీసుకున్న ప్రతి నిర్ణయానికి బీఆర్ఎస్ మద్ధతు తెలిపిందన్నారు. లిక్కర్ స్కామ్ నుంచి తప్పించుకునేందుకు జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసావని ఆమె ఆరోపించారు. లిక్కర్ కేసులో అరెస్టు కాకుండా ఉండటానికి కేంద్రానికి ఎన్ని కోట్లు ఇచ్చావంటూ ఆమె ప్రశ్నించారు.

కేటీఆర్ తరహాలో ట్వీట్లు చేస్తే జనాలు నమ్ముతారనే భ్రమలో ఉండొద్దని ఆమె సూచించారు. పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పై కూతలు కూస్తే ఇక్కడెవరూ కూడా చేతులు కట్టుకొని లేరన్నారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత కవితకు లేదన్నారు. ఇంకొకసారి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడితే కార్యకర్తలే సమాధానం చెబుతారన్నారు.

## మంత్రి హరీష్‌రావుపై మైనంపల్లి వ్యాఖ్యలు సిగ్గుచేటు

### స్వార్థ రాజకీయాలను మానుకోవాలి

### ఎంపిపి గజ్జల సాయిలు



మిరుదొడ్డి, ఆగస్టు 23, మనం న్యూస్ః ప్రజల నాయకుడిగా పేరొందిన మంత్రి హరీష్‌రావుపై మైనంపల్లి హనుమంతరావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎంపిపి గజ్జల సాయిలు మండిపడ్డారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు గొల్ల రాములు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంత్రి హరీష్‌రావుపై మైనంపల్లి హనుమంతరావు మాట్లాడడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో నగరం నుండి బహిష్కరించ బడిన మైనంపల్లి నేడు చేరదీసిన తెరాస నాయకులపై విమర్శలు చేయడం సరికాదన్నారు. స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్న మైనంపల్లికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. టీఆర్ఎస్ నాయకులు అనుకుంటే మైనంపల్లి హనుమంతరావు రాష్ట్రం నుండి పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజు, తెరాస నాయకులు సూకూరి లింగం, మల్లేశం, తోకల నగేష్‌రెడ్డి, రాములు, జ్ఞానేశ్వర్‌తోపాటు తదితరులు ఉన్నారు.



## 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలి

### తహసీల్దార్ గోవర్ధన్

మిరుదొడ్డి, ఆగస్టు 23, మనం న్యూస్ః అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని మిరుదొడ్డి తహసీల్దార్ గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలంయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్ల జాబితా ప్రతి గ్రామానికి రావడం జరిగిందన్నారు. ఓటరు లిస్టులో ఓటర్ల పేరు రాకపోయినా,ఏదైనా తప్పులు ఉన్నా సరి చేయడం జరుగుతుందన్నారు. ఏవైనా అభ్యంతరాలుంటే అక్టోబర్ 19వ తేదీలోపు సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

## హామీల అమలులో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం

### బీజేపి సీనియర్ నాయకులు ప్రదీప్ యాదవ్




జిన్నారం, ఆగస్టు 23, మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపి సీనియర్ నాయకులు ప్రదీప్ యాదవ్ అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం కావడంతో పటాన్‌చెరు పట్టణంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ముట్టడికి బీజేపి నాయకులు తరలి వెళ్లగా వారిని జిన్నారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తుందన్నారు. పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించినంత మాత్రాన భయపడేది లేదని, బీజేపి ప్రజల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. అక్రమ అరెస్టలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, బిఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం పోగా ప్రతిపక్షాలను అక్రమంగా అరెస్ట్ చేసి అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.

## దివ్యాంగుల పింఛన్ పెంపు హర్షనీయం

### దివ్యాంగుల జిల్లా నాయకులు మొగుల్ల ఐలయ్య యాదవ్

మిరుదొడ్డి, ఆగస్టు 23, మనం న్యూస్ః దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేయడం హర్షించదగ్గ విషయమని దివ్యాంగుల జిల్లా నాయకులు మొగుల్ల ఐలయ్య యాదవ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో దివ్యాంగులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.3016 నుండి రూ. 4016 వేలకు పెన్సన్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు దివ్యాంగుల కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. సీఎం కేసీఆర్ దివ్యాంగులకు సంక్షేమ పథకాలతోపాటు పెన్షన్ పెంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎల్లవేళలా సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. ఈ సమావేశంలో దివ్యాంగులు రాజేశ్వర్, మల్లికార్జున్, రాజు తదితరులు ఉన్నారు.



# టీఆర్ఎస్ పార్టీ పతనం ఖాయం




## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

## బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 23, మనం న్యూస్ ప్రతినిధిః వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయమని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. రామచంద్రాపురం పట్టణంలో బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు గోదావరి అంజిరెడ్డి బుధవారం రోజున బీజేపి కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. అనంతరం గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందని, పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించి ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, డబుల్ బెడ్‌రూమ్, ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపు కుటుంబ పాలన, రాక్షస సాగుతుందని, త్వరలోనే ప్రజలు తెరాస పార్టీకి చరమగీతం పాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు అంజిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, నాయకులు భూపాల్‌రెడ్డి, రాజు, బీజేవైయం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, రామచంద్రాపురం మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు గీత బసవమ్మ, రజిని శరత పెంటారెడ్డి, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి సత్యనారాయణ, యాదిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, కటిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పిరికిపంద చర్య

## ముందస్తు అరెస్టులు దుర్మార్గం

## బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం




కోహెడ,ఆగస్టు 23, (మనం న్యూస్)ః బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో బీఆర్ఎస్ పిరికిపంద చర్యలాగా బీజేపీ నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేపించిందంటూ బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బీజేపీ నాయకులు వెళుతారనే అనుమానంతో పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేసి కోహెడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుక ఉండకూడదని బీఆర్ఎస్ చూస్తుందన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించమని అడిగితే అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆయన తెలిపారు. అరెస్టు అయిన వారిలో తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు గుగ్గిళ్ళ శ్రీనివాస్, రామంచ రాంచంద్రారెడ్డి, పిల్లి నర్సయ్యగౌడ్, చేపూరి తిరుపతి, గాజుల వెంకటేశ్వర్లు, చిట్యాల లింగయ్య, పెర్యాల సాగర్‌రావు, తదితరులున్నారు.

# బిసిలను అణిచివేస్తున్న కేసీఆర్ సర్కార్



రామచంద్రాపురం, ఆగస్టు 23, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో బిసిల ఎదుగుదలను కేసీఆర్ సర్కార్ పూర్తిగా అణిచివేస్తుందని

## ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తలారి మధు ముదిరాజ్

ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తలారి మదు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టికెట్ విషయంలో అన్యాయం జరిగిందని ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో తెల్లాపూర్ మున్సిపాలిటీలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తలారి మధు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన బిసి బిడ్డ నీలం మధు ముదిరాజ్ గురించి ఒకసారి పునరాలోచించాలన్నారు. కులమతాలకు అతీతంగా ఎస్సీ ఎసీ బిసి మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలకు అనుక్షణం సేవలందిస్తూ వారికి అండగా నిలుస్తూ ఆదుకుంటున్నారన్నారు. అందరికీ సహాయం చేసే మనసున్న మారాజు నీలం మధుకు ప్రజల్లో ఎనలేని ఆదరణ ఉందని, ఆయనకు ఒక్క అవకాశం ఇస్తే బిఆర్ఎస్ పార్టీని బంపర్ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్‌ప ఆర్టీ కోసం పని చేసే బిసి బిడ్డలు చాలా ఉన్నారని, వారికి అన్యాయం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాండు కురుమ, రవిచారి, కిట్టు ముదిరాజ్, తెల్లాపూర్ మున్సిపల్ బిసి కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపి కార్యకర్తల అక్రమ అరెస్టులు సరికాదు

## గడీల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ధర్నా



పటాన్‌చెరు, ఆగస్టు 23, మనం న్యూస్ః బీజేపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీజేపి సీనియర్ నాయకులు గడీల శ్రీకాంత్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందున నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరులో పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర పోలీసులు అర్ధరాత్రి నుండి బీజేపి నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ చేస్తున్నా మొక్కవోని సంకల్పంతో పోలీసుల నుండి తప్పించుకొని ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఓడిపోతామనే భయంతో ముందస్తు అరెస్టులకు పాల్పడుతుందని, అభివృద్ధి చేస్తే ఈ దొంగ అరెస్టులు ఎందుకు చేస్తారని ఘాటుఆ ప్రశ్నించారు. ప్రజలు బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితుల్లో లేరని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తారన్నారు.



# నాగార్జున సాగర్ అందరికీ ఆదర్శం



జగదేవ్‌పూర్, ఆగస్టు 23, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మోడల్ స్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గర్నెపల్లి నాగార్జున సాగర్ తన పిల్లలు శ్రీహర్ష, హరిణిలను అంగడి కిస్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలను అవసరాలను తెలుసుకొని రూ. 15 వేల విలువైన కలర్ ప్రింట్, విద్యార్థులకు ఫైల్స్‌ను సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్‌లతో కలిసి ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ, యాజమాన్య కమిటీ ఛైర్మన్ బాల్‌రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ బాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉంటూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించడమే కాకుండా పాఠశాలకు అవసరమైన విలువైన వస్తువులు, విద్యార్థులకు ఫైల్స్‌ను అందించిన విద్యాసాగర్‌ను అభినందిస్తున్నామన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, హారిక, చిన్నికృష్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మైనంపల్లి పరిధి దాటి మాట్లాడితే సహించేది లేదు

గజ్వేల్, ఆగస్టు 23, మనం న్యూస్ః మైనంపల్లి హనుమంత రావు తన పరిధి దాటి మంత్రి హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ సహించమని బిఆర్‌టియు గజ్వేల్ నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చిప్పల యాదగిరి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావుపై అహంకారపూరితంగా మాట్లాడడం సిగ్గు చేటన్నారు. అన్నం పెట్టిన పార్టీకి, ముఖ్య నాయకుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నిత్యం ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడు హరీష్‌రావని, ఆ యన పట్ల అసత్య ప్రచారం చేస్తే తగిన గుణపాఠం చెప్తామ న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు నాయకులు నేరేడు భూపతి , రాజేందర్, నర్సింగరావు, లక్ష్మణ్, బాల్‌నర్సయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి కాదు... అప్పులు చేసిండు



**అభివృద్ధి కాదు..అప్పులు చేసిండు**

**- సీఎం కేసీఆర్ పై బొమ్మ ఫైర్**

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నం**

**- అడ్డుకున్న పోలీసులు**





హుస్నాబాద్,ఆగస్టు 23,(మనం న్యూస్)ః తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ నమ్మకద్రోహం చేసారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బుధవారం నిర్వహించారు. హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎర్రల కిరణ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులను అడ్డుకునేందుకు భారీ బందోబస్తు నిర్వహించారు. క్యాంపు కార్యాలయం ముట్టడించేందుకు యత్నించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రజలు రెండు సార్లు కేసీఆర్‌కు అధికారం ఇస్తే...రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు. కుటుంబ పాలన నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడేది కేవలం బీజేపీ మాత్రమే అన్నారు. కేంద్ర నిధులను రాష్ట్ర సర్కార్ పక్కదారి పట్టిస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసారన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లను మంజూరు చేసిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు అవినీతి రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నిస్తే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారన్నారు. పోలీసులను పెట్టుకుని ఎన్ని రోజులు ప్రభుత్వాన్ని నడుపుతారో మేము చూస్తామన్నారు. ఆనంతరం జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిపోతాయని వారు పేర్కొన్నారు. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ గూటికి చేరారన్నారు. అక్రమ అరెస్టులకు బీజేపీ నాయకులు భయపడరన్నారు. బ్రాండి షాపుల పై ఉన్న శ్రద్ధ బడుల పై లేదన్నారు. బడులు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు మాత్రం ఇంకా పుస్తకాలు అందలేదన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. భద్రత పెట్టుకుని ప్రభుత్వాన్ని నడపలేరని, రానున్న రోజుల్లో కేసీఆర్‌ను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ గడ్డ పై కాషాయ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయపాల్‌రెడ్డి, అక్కనపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, చిగురుమామిడి మండల అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మీనారాయణ, బీజేవైయమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని సతీశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్, మండల ప్రధాన కార్యదర్శులు పైడిపల్లి శ్రీనివాస్, పోలోజు సంతోష్, భూక్య సుధాకర్, ఓబిసి మోర్చ పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్, బీజేవైయమ్ పట్టణ అధ్యక్షుడు భీమేశ్వర్, కొయ్యడ కార్తీక్, తదితరులున్నారు.

### బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు........

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో హుస్నాబాద్ మండలంలోని బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, బీజేపీ నాయకులు అక్కు శ్రీనివాస్, కోమటి సత్యనారాయణ, తోట స్వరూప, తదితరులున్నారు.

---

# అవకాశం ఇవ్వండి

## కాంగ్రెస్ టికెట్ కోసం డా. సూర్యవర్మ దరఖాస్తు



సిద్దిపేట, ఆగస్టు 23, మనం న్యూస్ ప్రతినిధిః ఒక్క అవకాశం ఇవ్వండి... సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ బలమేంటో చూపిస్తానని జిల్లా ఓబిసి సెల్ ఛైర్మన్ డా. సూర్యవర్మ కోరారు. ఆయా నియోజకవర్గాల నుండి పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ నేపథ్యంలో బుధవారంనాడు డా. సూర్యవర్మ సిద్దిపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలంటూ గాంధీ భవన్‌లో సిద్దిపేట నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా డా. సూర్యర్మ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల నుండి వచ్చిన తాను ఎంతో కష్టపడి వైద్య వృత్తిని పూర్తి చేశానని, 40 ఏళ్లుగా తన కుటుంబం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ వస్తుందన్నారు. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో చురుకుగా ఉన్న తాను రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. యువతను కాంగ్రెస్ ప్రోత్సహిస్తూ వస్తుందని, వయసులో చిన్నవాడినైనా వైద్య వృత్తి, కుటుంబ రాజకీయ నేపథ్యం, సిద్దిపేట నియోజకవర్గంపై పూర్తి స్థాయి అనుభవం నింపిందన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తూ పిసిసి, ఏఐసిసిల ఆదేశాల మేరకు పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను శక్తివంచన లేకుండా ఇప్పటి వరకు నిర్వహిస్తూ వస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హర్షద్ హుస్సేన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సామల సంతోష్, డిసిసి ప్రధాన కార్యదర్శి మున్న, దిలీప్, జంగోని శ్రీనివాస్, సీతా బాలు, సిరాజ్, బంకా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ టికెట్ కోసం గాడిపల్లి దరఖాస్తు

సిద్దిపేట, ఆగస్టు 23, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం ఇవ్వాలంటూ గాడిపల్లి రఘువర్ధన్‌రెడ్డి గురువారంనాడు గాంధీ భవన్‌లో దరఖాస్తు చేశారు. మొదటి నుంచి కాంగ్రెస్ అభిమాన కుటుంబంగా ముద్ర పడిన కుటుంబంలో నుంచి వచ్చిన రఘువర్ధన్ రెడ్డి ప్రస్తుతం అమెరికాలో తన వ్యాపారాన్ని కొ నసాగిస్తున్నారు. అమెరికాలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ గాడిపల్లి ఫౌండేషన్ ఛైర్మన్‌గా సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహి స్తూ అందరికీ సుపరిచితమయ్యాడు. పేద పిల్లలకు, అనాథ పిల్లలకు పుస్తకాలు, దుప్పట్లు ఇవ్వడమే కాకుండా అనేక రక్తదాన శిభిరాలను కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమెరికన్ తెలంగాణ సొసైటీ బోర్డు డైరెక్టర్‌గా కొనసాగుతున్న రఘువర్ధన్‌రెడ్డి అమెరికాలో ఓవర్సీస్ కాంగ్రెస్ క్రియాశీలక సభ్యుడిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎన్ఎస్‌యుఐ జనరల్ సెక్రటరీగా 2007-08 సంవత్సరంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన గాడిపల్లి రఘువర్ధన్‌రెడ్డి ప్రస్తుతం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

## ఈనెల 26న గద్దర్ సంస్మరణ సభ

### గద్దర్ సంస్మరణ సభ నిర్వహణ కమిటీ పిలుపు



సిద్దిపేట, ఆగస్టు 23, మనం న్యూస్ ప్రతినిధిః ప్రజాయుద్ధనౌక వాగ్గేయకారుడు గద్దర్ సంస్మరణ సభను ఈనెల 26న నిర్వహించనున్నట్లు గద్దర్ సంస్మరణ సభ నిర్వహణ కమిటీ తెలిపింది. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో బుధవారంనాడు సంస్మరణ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26న సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో సంస్మరణ సభ నిర్వహించనున్నామన్నారు. సంస్మరణ సభకు గద్దర్ అభిమానులు, కవులు, కళాకారులు, గాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు డా. నందిని సిద్దారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రజా గాయకులు జయరాజ్, జర్నలిస్టు సంఘం నాయకులు విరాహత్ అలీ, దరువు అంజయ్య, మురళి, మోహన్‌తోపాటు పలువురు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరసం ప్రతినిధి సిద్ధంకి యాదగిరి, జర్నలిస్టు సంఘం నాయకులు రంగాచారి, ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక నాయకుడు సంతోష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నీలం మధు ముదిరాజ్‌కు కేసీఆర్ మోసం

**-ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ముందస్తు అరెస్ట్**

**-ఖండించిన జిన్నారం మండల నాయకులు**



జిన్నారం, ఆగస్టు 23, మనం న్యూస్ః జిన్నారం మండల కేంద్రంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులను మెదక్‌లో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని యువసేన సభ్యులు ఆరోపించారు. ముదిరాజ్ బిడ్డ నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనందుకు కేసీఆర్‌పై ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు భారీగా జిన్నారంలో మోహరించగా అంబేదకర్ విగ్రహం వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం తెలంగాణలో లేదా, బడా బాబుల రాజ్యమా ముదిరాజ్‌లకు ఒక టికెట్ ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్ బహుజనులు కలిసి కట్టుగా ఉండి నీలం మధు ముదిరాజ్‌ను స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించే దమ్ము ధైర్యం ఉందన్నారు. అంబేద్కర్ అందరికీ ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చారని, ఆ ఓటుతో మధు ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన మహేష్, కర్రె నాగరాజు, విరబోయిన సాయికుమార్, వనం లక్ష్మణ యాదవ్, మోతె కృష్ణ, ఆది బాలకృష్ణ, బోగురు సత్యనారాయణ, రాళ్లకత్వ వినోద్, పుట్టి భాస్కర్, అభిలాష్, బొగురు బాలేష్, సుంకరబోయిన ప్రశాంత్, దొమ్మ అక్షయ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జాబిల్లిపై జెండా పాతిన భారత్

**-ప్రపంచ దేశాల్లో భారత్ ఒక ప్రత్యేక శక్తి**

**-ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



దుబ్బాక, ఆగస్టు 23, మనం న్యూస్ః చం ద్రుని దక్షిణ ధృవం మీదికి చంద్ర యాన్ - 3 ల్యాం డింగ్ ప్రక్రియ విజ యవంతమై ఇస్రో జా బిల్లిపై భారతీయ జెం డాను పాతిందని దు బ్బాక ఎమ్మెల్యే రఘున˜ం దన్‌రావు అన్నారు. బుధవారం రోజున స్థానిక క్యాంప్ కార్యాలయంలో సోలాపూర్ సౌత్ శాసనసభ్యులు సుభాష్ సురేష్‌చంద్ర దేశ్‌ముఖ్‌తో కలిసి ల్యాండింగ్ ప్రక్రియను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు చంద్రుడిపైకి రాకెట్‌ను పంపి పరిశోధనలు ప్రారంభించడంలో భారత్ ప్రపంచంలోనే నాలుగవ స్థానంలో నిలిచిందని, ముఖ్యంగా ఏ దేశం కూడా చేరుకోలేని చంద్రమండలంలోని దక్షిణ ధృవాన్ని చేరుకొని భారత శాస్త్రవేత్తలు దేశాన్ని గర్వించేలా చేశారని కొనియాడారు. ఈ విజయంలో పాత్రులైన అందరికీ తమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. దీంతో ప్రపంచ దేశాల్లో భారత్ ఒక ప్రత్యేక శక్తిగా నిలిచిందని, ఈ ప్రయోగం రానున్న రోజుల్లో ఇతర దేశాలకూ పరోక్షంగా ఉపయోగపడనుందన్నారు.

# సమన్వయంతో మొక్కలు నాటాలి

**-జిల్లాలో 4 లక్షల 72 వేల మొక్కలు నాటడమే లక్ష్యం**

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్**



సిద్దిపేట రూరల్, ఆగస్టు 23, మనం న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజున మొక్కలు నాటే కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ ముగింపు వేడుకలను పురస్కరించుకొని ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు కోటి మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లాలో 4 లక్షల 72 వేల లక్ష్యాన్ని నిర్ధారించారన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో 860 మొక్కలు నాటే లక్ష్యంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మండల కేంద్రాల్లో ఎంపిపి, జెడ్పిటిసిలతో, నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రి , ఎమ్మెల్యే సమక్షంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎత్తైన మొక్కలు నాటి ప్రతి మొక్క సంరక్షించబడేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలుఏ దశలో ఉన్నాయో తెలుసుకొని వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ డిఈ, ఏఈలకు తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవనాలు సెప్టెంబర్ 2వ వారంలోపు ప్రారంభానికి సిద్ధం చేసేలా పనులు పూర్తి చేయాలన్నారు. హెల్త్ సబ్‌సెంటర్ల నిర్మాణం కూడా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి చంద్రమోహన్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, డిపిఓ దేవకీ దేవి, డిహెచ్‌ఎస్ఓ సునీత తదితరులు పాల్గొన్నారు.



**చంద్రయాన్ - 3 విజయవంతం కావాలని**

## సీతారాములకు పూజలు

గజ్వేల్, ఆగస్టు 23, మనం న్యూస్ః భారత్ ప్రయోగించిన చంద్రయాన్ - 3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ బుధవారం శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కృష్ణాలయంలోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు కూడా భారత్ తలపెట్టిన చంద్రయాన్ - 3 మీద దృష్టి సారించాయన్నారు. ఈ ప్రయోగం వివిధ దేశాలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ ప్రయోగం విజయవంతం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దుబకుంట మైత్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, దార రామచంద్రం, దొంతుల దశరథం, బండి శ్రీనివాస్, చిరంజీవి, తుమ్మ శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, రవిచారి, వేములవాడ కనకచారి పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను గద్దె దించితేనే పేదలకు సరైన న్యాయం

**-బీజేపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి**

**-అరెస్ట్ చేసిన పోలీసులు**



గజ్వేల్, ఆగస్టు 23, మనం న్యూస్ః రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీ పాలన అంతమొందించాలన్నా, పేదలకు న్యాయం జరగాలన్నా అది కేసీఆర్‌ను గద్దె దించితేనే సరైన న్యాయం జరుగుతుందని బీజేపి నాయకులు నందన్ గౌడ్, దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. బుధవారం బీజేపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడికి బీజేపి నాయకులు ప్రయత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నందన్ గౌడ్, మనోహర్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల అనుచరులకే పథకాలు వర్తింపజేయడం వల్ల అనేక మంది నిరుపేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. అధిర పార్టీకి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే పథకాలు అందుతున్నాయని, పేద వర్గాలకు ప్రయోజనం చేకూర్చే పథకాలు పక్కన పెట్టి స్వార్ధ రాజకీయాలతో ఎన్నికల ముందు కొత్త నాటకాలకు తెరతీస్తున్నారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను గద్దె దించితేనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. పోలీసులతో ఎన్ని అక్రమ కేసులు బనాయించినా బీజేపి భయపడదని, ప్రజాపక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు కుడిక్యాల రాములు, బండారి మహేష్, సురేష్, భాగ్యలక్ష్మి, నత్తి శివకుమార్, అశోక్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ యాదవ్, శశిధర్‌రెడ్డి, శ్రీరామ్, శ్రీకాంత్, రమేష్ గుప్తతోపాటు తదితరులు పాల్గొన్నారు.





# హుషారుగా... ఉత్సాహంగా

## బిఆర్ఎస్ క్యాడర్‌లో జోష్ నింపిన సీఎం టూర్

సిద్దిపేట/పాపన్నపేట, ఆగస్టు 23, మనం న్యూస్ ప్రతినిధిః రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసిన అనంతరం మెదక్ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నాయకులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, మహమూద్ అలీ, పద్మా దేవేందర్‌రెడ్డిలు కేసీఆర్‌ను సాదరంగా ఆహ్వానించారు. మొదటగా మెదక్ జిల్లా కేంద్ర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అక్కడి నుండి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సమీకృత కార్యాలయాన్ని ప్రారంభించారు.



అనంతరం జిల్లా కలెక్టరేట్ సముదాయ భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న దివ్యాంగులకు పెన్షన్ పెంపు ప్రొసీడింగ్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం బీడీ టేకేదార్లు, ప్యాకర్లకు ఆసరా పెన్షన్‌లను అందించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా చర్చి కాంపౌండ్‌లో నిర్వహించిన ప్రగతి శంఖారావం బహిరంగ సభలో పాల్గొన్నారు. ఆద్యంతం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా మాట్లాడడం ఆహుతులను ఆకట్టుకుంది. మరోసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మాదేవేందర్‌రెడ్డిని ప్రకటించిన నేపథ్యంలో కేసీఆర్‌కు రుణపడి ఉంటానంటూ, ప్రజల రుణం తీర్చుకుంటానంటూ పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడిన మాటలకు ప్రజల నుండి విశేష స్పందన













లభించింది. బహిరంగ సభ వేదికపై నుండి మంత్రి హరీష్‌రావు ప్రసంగం ప్రారంభం కాగానే కార్యకర్తలు విజిల్స్‌తో నూతన ఉత్సాహాన్ని కనబరిచారు. ఏది ఏమైనా ఆద్యంతం కేసీఆర్ పర్యటన ఉత్సాహంగా, హుషారుగా సాగింది.





